ఎవరైతే ఉదయం లేదా సాయంత్రం మస్జిదును సందర్శిస్తారో, వారు అలా ఉదయం లేదా సాయంత్రం మస్జిదును సందర్శించిన ప్రతిసారీ అల్లాహ్ స్వర్గంలో అతనికి ఒక నివాసాన్ని సిద్ధం చేస్తాడు

అబూ హురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖన: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: ఎవరైతే ఉదయం లేదా సాయంత్రం మస్జిదును సందర్శిస్తారో, వారు అలా ఉదయం
లేదా సాయంత్రం మస్జిదును సందర్శించిన ప్రతిసారీ అల్లాహ్ స్వర్గంలో అతనికి ఒక నివాసాన్ని సిద్ధం చేస్తాడు. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఆరాధన కొరకు గానీ, లేక ఙ్ఞానము సంపాదించుకొనుట కొరకు గానీ, లేక ఏవైనా ఇతర మంచి ప్రయోజనాల కొరకు గానీ, దినములో ఏ సమయములోనైనా – అంటే ఉషోదయం సమయాన గానీ, లేక సాయంత్రం సమయాన గానీ మస్జిదును సందర్శించే వాని కొరకు అల్లాహ్ స్వర్గములో ఒక నివాసాన్ని సిధ్ధం చేస్తాడు; ఈ ఘనత పగటిపూట గానీ, లేక రాతి వేళ గాని మస్జిదును సందర్శించిన వారికీ వర్తిస్తుంది. ఈ శుభవార్తను ఈ హదీథు ద్వారా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఇస్తున్నారు.

https://sunnah.global/hadeeth/te/show/5436